# కాలం కత్తెరలా...

## ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణ

పరదేశికి నిద్రపట్టడంలేదు. అటు, ఇటూ వత్తిగిల్లేడు. అతను దొర్లినప్పుడల్లా పాత మంచం, అతని బాధను పంచుకున్నట్టు మూలుగుతోంది. ఆలోచనలు కుమ్మరి పురుగుల్లా దొలుస్తున్నాయి. జారిపోతున్న పాత తలదిండుని సర్దుకుని, కొడుకిచ్చిన కొత్త దుప్పటీ ఒంటినిండా కప్పుకున్నాడు. పుష్య మాసం చలిగాలులు దుప్పట్లో దూరటంలేదు. పాతదిండునించి కొంత మెతికి వాసనా, గడి విప్పని కొత్తదుప్పటీ వాసనా కలగా పులగంగా వస్తున్నాయి.

పరదేశి నవ్వుకున్నాడు. ముందురోజు కోడి ఆరు బయట నించోటంతో చల్లగాలి చుట్ట బెట్టింది. మళ్ళా ఆలోచనలు చుట్టుముట్టేయి. ఒంటికి చుట్టుకున్న వేడి చల్లగాలికి కరిగిపోతోంది.

'ఈ యేళకి బయల్దేరాలి' అ ఆలోచన గావటంతో బాధ ఎగిసి వచ్చింది. నిట్టూర్చేడు పరదేశి.

కీచురాళ్ళు రొదపెడుతున్నాయి. ఊరి వెట్టివాడు 'హారా హుషార్' అంటూ పక్కవీధి లోంచి వెళ్ళిపోతున్నాడు.

'వెట్టితాత గుడీధికొస్తే గంటపన్నెండే' అనుకుంటూ అరుగెక్కాడు. నిద్ర పోవాలని ముత్తాతల్నాడు ఈ ఊరి మన పాలి పంపకాని కొచ్చింది. ఇక్కడే ఉండి మనం గ్రామంకి సేవ సేసుకోవలా. పంటల పండగ ముందు ఈ రోజుల్లో మన గ్రామసంచారం సేయాలా. మన కులదైవం ఎర్రమారికమ్మ. ఆ యమ్మకి దణ్ణపెట్టుకుని, నడిరేయి దాటిన కాణ్ణించి ఈ ఢమరుకం వాయిస్తు మనం తిరగాలా. కోడి కూసిందా! తల్లులు....తలుపులు తెరిచి పాచిపని మొదలెట్టారా! మనం గూటికి చేరాలా. అట్టా చేస్తే గ్రామానికి కీడు పోద్ది. గ్రామం సల్లగుంటది. అయ్య చెప్పుకుంటు పోయాడు.

**ఇక బట్టలు, గింజలు, దినుసులు, ఒకటేంటి తేవాల్సిందేగా.... సంవత్సగ్రాసం. మధ్యలో తను ఎన్నడైనా సేయిపాచి అడిగేవాడా! అడగాల్సిన అవసరం వచ్చేదా? చేతినిండా డబ్బు. ఒక్కగానొక్క కొడుకు. అందుకేగా ముత్యాలయ్యని ఇస్కూలుకి పంపింది పరదేశి తలుపు కేసిచూశాడు.**

లన్న మాటలు గుర్తుకొచ్చేయతనికి. ఆమె చదువుకున్నది. తను పాతదిండు వదలకపోవటం గమనించి నవ్వుతూనే అంది "మావయ్యా! మీ పక్క పాత కొత్తల మేలుకలయికన్నమాట" కోడలి మాటలకు కొడుకు నవ్వలేదు.

'నిజమే తన జీవితం పాత కొత్తల మేలు కలయికే. ఎక్కడ పుట్టేడు. ఎక్కడ పెరిగేడు, ఎక్కడ బ్రతుకుతున్నాడూ'

ఎక్కడో నిద్రరాని జీవం ఒక్కటి మూలిగింది.

"ఏమిటి తెల్లారిపోతోందేమిటి!" కంగారుగా లేచేడు పరదేశి గచ్చు అరుగుదిగి ఆకాశం కేసి చూశాడు.

"ఆ సుక్క.... ఈ పెట్టు ఎక్కనేదు.... గంట పన్నెండయి ఉండచ్చు. అంతే!" గొణుకున్నాడు. పించలేదు. అరుగుకొసకి చతికిలపడి స్తంభానికి ఆనుకుని కూర్చున్నాడు. అరుగుమీద తెల్లటి వెన్నెల పడుతోంది. ఆ వెలుగులో సిన్నటి తెల్లచార గచ్చుమీద మెరుస్తోంది.

"అవును. ఇది నిన్నటిచారే! నిన్న ఈ యేళకి నూతికాడ స్నానంచేసి బొట్టుపెట్టుకుని బయల్దేరిపోయాడు తను. అప్పుడే ఆ బొట్టు పెట్టుకునేటప్పుడే బొట్టు ఒలిగింది. తెల్లటి చారగా మిగిలింది"

ఆ చారని వేలితో రాస్తూ గొణుకున్నాడు పరదేశి అప్రయత్నంగా. ఆ వేలిని నుదుటిమీద దిద్దుకున్నాడు. గుండె బరువెక్కింది. ఆలోచనలు కొలిమిలో కాలుతున్న ఇనపచువ్వల్లా వెలుగుతున్నాయి

మొదటిసారి తనకు అయ్యబొట్టుపెట్టేడు. ఒరేయి మన కులాచారం ఇది. ఈ యేళనించి ఆ ఆచారం నీకప్పగిత్తున్నాను. ఎప్పుడో మన

ఆ రోజు స్నానం చేసినాక అయ్య బొట్టు పెట్టినాడు తిర్వాత గ్రామం దక్షిణ దిక్కు వెళ్ళి పేడని చరిచి చేసి ఆ పేడ దొరివిలో ఆముదం పోసి వత్తి వెలిగించేడు. ఎర్రమారికమ్మని కొల్చి గ్రామసంచారానికి బయలుదేరేడు.

ఆదిశక్తిని కీర్తిస్తూ. చేతిలో ఢమరుకాన్ని మ్రోగిస్తూ. సలిని సంపేస్తూ. సీకట్ని సీలుస్తూ.. కీడుని తరిమికొడుతూ తనుగొంతెత్తి పాడేడు.

సలభై ఏళ్ళు తను పాడుతూనే ఉన్నాడు తన పాటలు నిద్రరాని వాళ్ళకు జోల పాటలు. దొంగలకు తిరుగు పాటలు అయ్యేయి.

"ఆడి ముండామొయ్యా. ఆ బుడబుక్కలోడు నల్ల రాయిలా ఉన్నాడ్రా. నడి రాత్రి దాటనివ్వడు. ఢమరుకాన్ని వాయిస్తూ, సంకీర్తన చేస్తూ తిరుగుతూనే ఉంటాడు." కీడుని తరిమికొట్టే మాటెలా వున్నా ఎదురు పడితే



మెడగూళ్ళు విరిచేస్తాడు" అని దొంగలనుకోవటం తనకు తెల్సు.

గతం గుర్తుకొచ్చిన పరదేశి నిట్టూర్చేడు. అతనికి ఒకనాటి ఊరు వైభవం గుర్తుకు వచ్చింది.

"ఆ రోజులే వేరు" సంక్రాంతివస్తే చాలు. పొట్టలు నిండిన ధాన్యం పొణకులు, లోగిటి ముంగిట ముత్యాల్లాంటి ముగ్గులు, గంగిరెద్దుల మేళాలు, దాసర్ల హరినామ సంకీర్తనలు, జోస్యం చెప్పే కొండరాజులు, సంక్రాంతి శంఖం ఊదే బసవయ్యలు, పనసలు చదివే బ్రాహ్మలు, రోజుకో వాహనం ఎక్కి ఊరేగే వేణుగోపాలుడు ఊరంతా హడావిడే ఆనందమే. దాన ధర్మాలే. భక్తివిశ్వాసాలే.

తను పెద్దపండుగనాడు బయల్దేరేవాడు పెద్దరాజుగారి మేడికాణ్ణించి, పరశురామయ్య పాకవరకు వెళ్ళేవాడు. అదికావాలని.... ఇది కావాలని తన్నెన్నడు ఎవర్నీ అడగలేదు.... అయితేనేం అమ్మలు, అక్కలు, అన్నలు బాబాయిలు ....ఊరంతా పలకరింపులే.

ఏటి అన్నా!

ఏటి మావా?

ఏటి బాబాయి?

ఏటి అబ్బాయి?

ఏడాది కొచ్చేవు. నీ పాట రాత్రివేళ ఇనిపిస్తుంది. పగటేళ కనపడవు. పండగకొస్తే మళ్ళా పండక్కి వస్తావు? కబుర్లు సెప్పు ఒకటే గొడవ.

ఇక బట్టలు, గింజలు, దినుసులు, ఒక ఒంటి బండికేసి తేవాల్సిందేగా .... సంవత్సర గ్రాసం. మధ్యలో తను ఎన్నడైనా సేయిసాచి అడిగేవాడా! అడగాల్సిన అవసరం వచ్చేదా? చేతినిండా డబ్బు ఒక్కగానొక్క కొడుకు... అందుకేగా ముత్యాలయ్యని ఇస్కూలుకి పంపింది.

ఆలోచనలు కొడుకుకేసి మళ్లటంతో పర

దేశి మూసిఉన్న తలుపుకేసిచూశాడు. కొడుకు, కోడలు నిద్రపోతున్నారు. బయల్దేరితే ఆ అలో చన రావటంతో గబగబా నూతి గగ్గర కెళ్ళాడు.

ఇంటికిముందే ఉంది నుయ్యి. తోడ్కిన నీళ్ల ఒంటిమీద పడగానే చలికి సన్నటి వణుకు కల్గింది. వయసు అయిపో యింగా .... ఇంటిది వెళ్ళిపోయింది. బంధాలు తను పెంచుకున్నా బ్రతుకు తన్ని వదలటం లేదు.' గొణుక్కున్నాడు, ఆకాశం కేసి చూసి 'సుక్క ఈ సెట్టు ఎక్కింది మూడో జాముదాటి ఉండదు' అనుకుంటూ అరుగెక్కాడు.

పాత దిండు క్రిందనుంచి బొట్టు తీసుకుని బొట్టు పెట్టుకున్నాడు. నామాలు చీకట్లోనే సరి దిద్దుకుని దండెం మీద బట్టలేసుకున్నాడు.

'మాణిక్యమ్మని కొల్చి తనిక బయల్దేరవచ్చు. ఊరి సివరి పేద దొరక్కపోము' అనుకుంటూ మెట్లు దిగుతున్న వాడల్లా ఆగిపోయాడు.

'అవును ఢమరుకం ఏది?' గబ గబా దిండుకింద వెతికేడు, కనబడలేదు. కొడుకు గదికేసి బాధగా చూసి చికిలపడ్డాడు. 'చేతిలో ఢమరుకం లేందే నోట పాటరాదే చేతిలో ఆ ఆది శంకరుని ఢమరుకం నోట పాట గంగా ఝరిలా వెలువడాల్సిందే ఎలా? ముత్యాలు దాచేసి ఉంటాడు'

పరదేసి గోడవారన చతికిలపడి మొదటి సారి, కొడుకును చదివించినందుకు పశ్చాత్తాపం పడటం మొదలెట్టాడు, 'తన వంశానికి చదు వెటూ రాదని తను నమ్మకంగా ఉండిపోయాడు. అయితే ముత్యాలుగాడు ఆ పేరెట్టిన పాపానికో ఏటో ముత్యంలా చదివేడు. రత్నంలా ఎదిగేడు. సదువుతున్న కొడుకుని ఎదుగుతున్న ఆలోచల్ని అడ్డు కట్ట వేయలేక తనూరుకుండి పోయాడు. తనబిడ్డ తక్కువ సదివేడా సదువులన్ని సదివేశాడు. కాలేజీలో మేష్టరు. పెద్దాళ్ళంతా ఆడ్ని గౌరవిత్తారు. ఆడి ఠీవి దర్జా చూసి తను గర్వపడ్డాడు.

'నువొక్కడివి ఆ పల్లెలో ఏం చేస్తావు నాన్నా వచ్చి మాతో ఉండిపో....' అన్నాడు వాడు. ఆడి మాటే నెగ్గించుకున్నాడు. కోడలు అమ్మలా సూసుకుంటోంది. రోజులు సల్లగానే ఎళ్ళిపోతున్నాయి అనుకుంటే ఈ పండక్కే వచ్చింది చిక్కు.

ప్రతి పండగముందు తనొచ్చి మూడు రోజులు సంకీర్తనచేసి తన కార్యక్రమం తను కానిచ్చుకుని వెళ్ళిపోతున్నాడు అయితే ఎవర్ని ఏం అడగటంలేదు ఆశించటమూలేదు ఈసారి ఆ ఉద్దేశంతో బయల్దేరాడు.

"పండగ రోజుల్రా! ఎంకంత ఇంటికి సిన్న దీపమైనా పెట్టకపోతే తప్పు. నేనెళ్ళి వత్తాను" అన్నాడు తను.

"దానేముంది. పనివాడ్ని పంపి పండగ నాలుగురోజులు దీపం వెలిగించి రమ్మంటే సరి" అన్నాడు ముత్యాలు.

అమ్మ కడుపు సల్లగా కోడలు కలుగచేసు కుంది.

"ఆయనే కాదండి. మనమంతా ఈపండగ మీ ఊళ్ళో గడుపుదాం. పల్లెలో పండగ వేడుకలు చూసినట్టు ఉంటుంది" కోడలు నొక్కి చెప్పింది.

అంతా బయల్దేరేరు.

"పోన్లే ఆనవాయితి తప్పకుండా ఓ మూడు రోజులు గ్రామ సంచారం చేయవచ్చునను కున్నాడు.

ఊరు ఊరంతా అబ్బాయిని, తన్ని పలక రించటానికొచ్చేరు. "ఏం బాబాయి క్రిందటేడు వచ్చావు నీ పాట వినిపించింది. మనిషివి మాత్రం కనబడకుండా వెళ్ళిపోయావు. నిన్ను చూసి ఎంతికాలమైంది" పలకరించేరు.

ఊళ్ళోదిగగానే ఊరిని కలియ తిరిగేడు. పీడలాపట్టిన రాజకీయాలు, చీడపట్టిన పంటలు కులాల కొట్లాటలు. అధికారంకోసం పోట్లా టలు. ఊర్ని చూస్తే కళ్ళనీళ్ళు గిర్రునతిరిగేయి. కలియుగం. అయినా తనపని తను కానివ్వాలి. ఊరినే కీడు కొట్టకూడదు. సల్లగుండలి.

ముత్యాలు ఎంతచెప్పినా వినక వీధి అరుగు మీద పడుక్కుని. అర్ధరాత్రిలేచి రెండురోజులు తన కార్యక్రమం యధావిధిగా జరుపుకున్నాడు. అయితే ఉదయం తలక్రింద ఢమరుకాన్ని చూసి ముత్యాలు తనుచేస్తున్న పని పోల్చేసుకున్నాడు. ముఖం ఎరుపు చేసుకున్నాడు. ఇద్దరికీ మధ్య రగడే లేచింది.

"గ్రామానికి, నువ్వుపాడే పాటలవల్ల వాయించే ఢమరుకంవల్ల కీడు పోతుందను కోవటం సిల్లీ! అదేం కుదరదు. నువ్వు ఇల్లు కదలద్దు. మనిషి చంద్రుడిపై కాలుపెట్టినా ఈ చాదస్తాలు. వదలకుంటే ఎలా!" గట్టిగానే చెప్పాడు.

తను ఓన్నబుచ్చుకోవటం కోడలు గమ నించి కలగ చేసుకుంది.

"పోన్లెండి. ఆయన నమ్మకాలు ఆయనవి.



శిక్ష

"ఏవండీ! ఇవాళ మన మేరేజ్ డే కదా, ఓ కోడిని తీసుకురండి. కోడి పలావు వండుకుందాం" అంది సరోజ సన్యాసిరావుతో.

"మనంచేసిన ఘోరమైన నేరానికి కోడికి శిక్ష విధించడం భావ్యంకాదు సుమా...." అన్నాడు సన్యాసిరావు.

—జి. దేవకి (బొంబాయి)

అందం

కెసిలిత





**భుజం**

రైలు ఓస్టేషన్‌లో ఆగింది. ఓప్రయాణీకుడు మరోడి భుజంపై చెయ్యివేసి" "ఇదేం స్టేషన్ ?" అని అడిగాడు.

"ఇది స్టేషన్ కాదు నా భుజం" చెప్పాడా ఆసామి.

—కొండపర్తి (హైదరాబాద్)

నమ్మకాలు. ఆచారాలు ఒకరి హానిని కోరకుండా, మంచిని కోరేటప్పుడు ఆచరణ యోగ్యాలేనండి" నచ్చచెప్ప ప్రయత్నించింది.

కొడుకు వినలేదు. సాయంత్రం మాత్రం కోడలువచ్చి "మీరిలా చేయటంపై ఆయన బాధపడుతున్నారు. మానేయండి మావయ్యా" అంది.

పరదేశి విట్టూర్చి కొడుకు నిద్రపోతున్న గది తలుపుకేసి చూశాడు. వాడే దాచేసి ఉంటాడు. వెళ్ళి తలుపుకొట్టి అడిగితే తన బ్రతుకు తను బ్రతకగలనని చెప్పేస్తే' ఆవేశంతో లేచేడు. తలుపువరకు వెళ్ళి ఆగిపోయాడు. 'అన్ని విషయాల్లోను తనకు గౌరవం ఇచ్చి అభిమానంతో చూస్తున్న కొడుకుతో ఎలా గొడవ పెట్టుకునేది ?' అడుగులు విల్చిపోయాయి. మళ్ళావచ్చి చతికిలపడ్డాడు.

ఆవేశం. ఆలోచన ఈ రెండింటి మధ్య నలిగిపోతున్నాడు పరదేశి చిన్నప్పటి ఆలోచనలు ఆచారాలు మనసులో మరతిరుగుతున్నాయి. మంచంమీద వెన్నెలముద్దలా పడుతోంది. కొత్త దుప్పటి. పాత తలదిండు పెనవేసుకుని మెరుస్తున్నాయి.

అరుగుదిగి ఆకాశంకేసిచూసి నిట్టూర్చేడు. మళ్ళా అరుగెక్కాడు. అతని ఆలోచనల్లాగే, అతని కాళ్ళు అతన్ని నిలవనీయటంలేదు. గుండె బరువెక్కుతోంది. నిరాశగా గోడకి చేర్లబడ్డాడు.

నిన్నటిదాక వెక్కిరిస్తోంది. వెన్నెలదాన్ని ధిక్కరిస్తోంది.

గుండె మూగగా రోదిస్తోంది. రక్తంపంచిన కొడుకు రక్తంలో ఇంకిన సాంప్రదాయం. కళ్ళవెంబడి నీరు కారుతోందని పరదేశి ఆలస్యంగా తెల్సుకున్నాడు మోకాళ్ళలో తలెట్టుకుని వెక్కివెక్కి ఏడ్చేశాడు.. వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉన్నాడు.

చల్లటి హస్తం నుదుటిని తాకింది. తలెత్తాడు. ఎదురుగా ఢమరుకం.... దాన్ని పట్టుకుని గాజులచేయి. చూడగానే పరదేశిలో ఆనందం పెల్లుబికింది

"అమ్మా! ఎవరమ్మా నువ్వు! అమ్మలగన్నయమ్మ పార్వతిదేవివా తల్లీ! నా తండ్రి శంకరయ్య చేతిలో ఢమరుకాన్ని తెచ్చి నాకిస్తున్నావమ్మా! ఈ పరదేశి కోసం ఆ పరమశివుని కోపానికి బలి కావటానికి సిద్ధపడ్డావామ్మా."

ఆనందంతో కళ్ళ నీళ్ళు ఉబికాయి పరదేశికి.


అతని కళ్ళు తుడిచిందా తల్లి.

'వెళ్ళిరండి మావయ్యా' సన్నగా అంది. ఢమరుకం చేతికి తగులగానే అపరశివునిలా లేచాడు పరదేశి. అరుగుదిగేడు. సంకీర్తన చేస్తు సాగిపోతున్నాడు.

వెళుతున్న పరదేశిని చూసి గుమ్మంలో నిలబడిన భర్తకేసి తిరిగిందామె.

"చూడండానంతృప్తిని. చూడండా తేజస్సు. మహాశాంతి కోరే ప్రవక్తలా వెళ్ళిపోతున్నాడాయన" అంది.

ముత్యాలు మెల్లిగా తలూపేడు. ✱




గీతల చిత్రాలు: వై. లక్ష్మీనర్సింహా
-చర్లపల్లి